క్లుప్తంగా

ఆలయంలో పూజలు



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆంజనేయస్వామితో పాటు సీతారామచంద్రస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం చేసి, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడి అధికం



వరిని పరిశీలిస్తున్న ఏడీఏ రాం ప్రసాద్

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని పెద్దశంకరంపేట ఏడీఏ రాం ప్రసాద్ అన్నారు. శనివారం టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో సాగుతున్న వరి పంటను పరిశీలించారు. రసాయనిక ఎరువులకు బదులుగా సహజ ఎరువులు వాడితే పంటల దిగుబడి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

ముగిసిన క్రీడలు



బహుమతులతో విజేతలు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో అండర్ 14, 17 విభాగం బాలికల పోటీలు శనివారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లాలోని 21 మండలాలకు చెందిన బాలికల జట్లు పాల్గొన్నాయి. అండర్ 14 విభాగంలో నర్సాపూర్ జట్టు ప్రథమస్థానం, శివ్వంపేట జట్టు ద్వితీయ స్థానం కాగా, అండర్ 17 విభాగంలో చేగుంట జట్టు ప్రథమ, నర్సాపూర్ జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్యారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ప్రభు, మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, మాధవరెడ్డి, మహిపాల్, దేవేందర్ రెడ్డి, కిరణ్, మనోహర్, ప్రభాకర్, నరేశ్, వినోద్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన పంచాయతీరాజ్ ఈఈ



పుష్పగుచ్ఛం అందిస్తున్న నర్సింలు

మనోహరాబాద్(తూప్రాన్): మెదక్ పంచాయతీ రాజ్ ఈఈగా నూతనంగా వచ్చిన నర్సింలు శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతను మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా తూప్రాన్ పీఆర్ డీఈగా ఉన్న తనకు ఈఈగా ప్రమోషన్ వచ్చిందన్నారు.

పౌరహక్కులతో ప్రజలకు మేలు



మాట్లాడుతున్న ఆర్ఐ వెంకటేశ్వర్

చిలప్‌చెడ్(నర్సాపూర్): పౌరహక్కులు తెలుసుకోవడం వల్ల ప్రజాసమస్యలు దూరం అవడంతో పాటు, గ్రామస్తుల ఐక్యతతో గ్రామ అభివృద్ధి సాధ్యమని ఆర్ఐ వెంకటేశ్వర్, ఏఎస్ఐ మిస్బావుద్దీన్ అన్నారు. శనివారం చిలప్‌చెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామంలో పౌరహక్కుల సదస్సు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పెద్దశివనూర్ గ్రామంలో సివిల్‌రైట్స్‌డే నిర్వహించారు. ఆర్ఐ నర్సింగ్ యాదవ్ , జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్ రుక్మిణీబాయి, పోలీస్ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

'మాఫీ'పై ఇదేం తీరు

- రామాయంపేట మండల సమావేశంలో బ్యాంకర్లపై సభ్యుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షపతి

రామాయంపేట(మెదక్): రుణమాఫీ విషయమై బ్యాంకర్ల తీరు బాగాలేదని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రామాయంపేట మండల సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రామాయంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు మాట్లాడుతూ.. మండల పరిధిలో రెండో యూనిట్ గొర్రెలు మంజూరు కాలేదని, రైతులకు బ్యాంక్ అధికారులు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈవిషయమై తాను బ్యాంక్ అధికారులతో మాట్లాడుతానని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ అన్నారు. రైతాంగానికి 10 గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని పలువురు సభ్యులు వాపోయారు. విద్యుత్ శాఖ ఏఈ పెంట్యా నాయక్ మాట్లాడుతూ.. ఇన్‌కమింగ్ బంధు, ఎల్‌సీతో కొన్నిసార్లు సరఫరాకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ, ఎంపీటీసీకి మధ్య వాగ్వాదం జరిగింది. బాలికల హాస్టల్ వార్డెన్ భూలత మాట్లాడుతూ.. రామాయంపేట బాలికల హాస్టల్‌లో ఖాళీలున్నాయని జూనియర్, డిగ్రీ జూనియర్ కాలేజీ, డిగ్రీ చదువుతున్న విద్యార్థినులు జాయిన్ కావాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యులు మద్దూరి జ్యోతి, నాగులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు పాలు, ఇతర పౌష్టికాహారం సక్రమంగా అందడంలేదని ఆరోపించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండలానికి స్పోర్ట్స్ కిట్లు మంజూరయ్యాయని, త్వరలో అన్ని గ్రామాలకు కిట్లు అందజేస్తామని వెల్లడించారు. లక్ష్మాపూర్ సర్పంచ్ దుర్గమ్మ మాట్లాడుతూ.. లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లే తారురోడ్డు పూర్తిగా శిథిలమై గుంతలు పడిందని, వెంటనే మరమ్మతు చేయించాలన్నారు. నీటిపారుదల శాఖ ఏఈ కుషాల్ మాట్లాడుతూ.. కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి మండల పరిధిలోని చెరువులను గొలుసుకట్టు కాలువల ద్వారా నింపుతున్నామని వివరించారు. ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలపై సూపర్‌వైజర్ల అజమాయిషీ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్రవంతి, జెడ్పీటీసీ సంధ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అఘాయిత్యాలు జరిగితే 1098కు కాల్ చేయండి

- జూనియర్ సివిల్ జడ్జి రిటా లాల్‌చంద్



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి

పాపన్నపేట(మెదక్): పిల్లలపైన అఘాయిత్యాలు చేస్తే ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని, సమస్యలు వస్తే 1098కు కాల్ చేయాలని జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జ్ రిటా లాల్‌చంద్, జేఎఫ్ సీఎం జడ్జి కల్పన అన్నారు. శనివారం మండలంలోని నాగసానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లీగల్ లిటరసీ క్యాంపు కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే దాని వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. సోషల్ మీడియా వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. చిన్నారుల సమస్యలకు న్యాయస్థానమే న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీరామ్‌కిషన్, న్యాయవాదులు సిద్దాగౌడ్, ఎన్జీఓలు సక్రుబాయి, విజయ్, షీం, భరోసా టీమ్ భారతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యులకు సమాచారం ఇవ్వరా?

- సమావేశంలో అధికారుల తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా పనులు చేస్తారా.. అంటూ మున్సిపల్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో అధికారులు తమకు సమాచారం ఇవ్వకుండా వారి ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని మండిపడ్డారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వారం రోజుల ముందు రోడ్లపై గుంతలు పూడ్చాలని సూచించినా.. ఇంజనీరింగ్ డీఈఈ మహేశ్ స్పందించక పోవడం దారుణమని వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మండిపడ్డారు. 23వ వార్డు కౌన్సిలర్ శేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ సమీయొద్దీన్ మాట్లాడుతూ.. హరితహారంలో నాటాల్సిన మొక్కలు పూర్తి స్థాయిలో రాలేవని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పట్టణం అభివృద్ధి కృషి చేస్తా

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మెదక్ ఎమ్మెల్యే

రామాయంపేట(మెదక్): పట్టణం అభివృద్ధి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రామాయంపేటలో పలువురు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సరాపు యాదగిరి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజుపాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: మండలంలోని చిట్యాల ఆటో యూనియన్ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన కొంతమంది యువకులు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ధృవపత్రాలు అందక అవస్థలు



ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న సాయిసమార్

తూప్రాన్: కుల, ఆదాయ ధృవపత్రాలు సమయానికి అందక విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని టీఎస్ఎఫ్ కార్యదర్శి సాయిసమార్ అన్నారు. శనివారం ఆర్డీఓ జయచంద్రరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకొని 20 రోజులు దాటుతున్నా అందకపోవంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరిశీలన చేసి ధృవపత్రాలను అందజేయాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి జారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని కోరారు. ఈ విషయంపై సర్టిఫికెట్ల ఆలస్యంపై తహసీల్దార్ విజయలక్ష్మిని సాక్షి వివరణ కోరగా.. కార్యాలయ సిబ్బంది ఓటరు కార్డు నమోదు ప్రక్రియలో ఉండడంతో ధృవపత్రాల జారీ ఆలస్యం అవుతోందని, రెండు రోజుల్లో అన్ని రకాల దరఖాస్తులను పరిశీలించి అందిస్తామని తెలిపారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించండి



శివ్వంపేటలో రాస్తారోకో చేస్తున్న ఆశ సిబ్బంది

కొడిపల్లి(నర్సాపూర్): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు తెలిపారు. శనివారం కొడిపల్లిలో ఆశ వర్కర్లుతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు కార్యక్రమంలో ఆశవర్కర్లు వసంత, శ్యామల, రజియా, కలమ్మ, పద్మ, కరుణ, సుకన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని గాంధీచౌక్ వద్ద ఆశవర్కర్లు మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, ఆశ వర్కర్లు పద్మ, సౌందర్య, యశోద, ఆరుణ, సుశీల, గంగమణి తదితరులున్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో రహదారిపై మానవ హారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఆశ వర్కర్ల సంఘం నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): ఆశలకు కనీస వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ తూప్రాన్ - నర్సాపూర్ హైవే శివ్వంపేటలో మనవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలంలో నిరసన వ్యక్తం చేసిన ఆశ వర్కర్లకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం సంఘీభావం తెలిపారు.

నేను బతికే ఉన్నా..



బరందేవి రాములు

చేగుంట(తూప్రాన్): రేషన్ కార్డులో తనను చనిపోయినట్లు నమోదు చేసినందున రెవెన్యూ అధికారులు తనకు డెత్ సర్టిఫికెట్ ఇప్పించాలని బరందేవి రాములు అన్నారు. చేగుంటలో ఆయన విలేకరుల సమావేశంలో తన గోడును వినిపించారు. రేషన్ కార్డులో తన పేరు తొలగించారని, దీంతో బియ్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆనాటి నుంచి కలెక్టర్, జిల్లా పౌరసరఫరా కార్యాలయంతో పాటు మానవ హక్కుల కమిషన్‌లో తనపేరు రేషన్ కార్డులో తొలగించిన విషయంపై ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డులో వివరాలను తీసుకోగా తన పేరు వద్ద మరణించినట్లు నమోదై ఉన్నట్లు తెలిపారు. బతికి ఉన్న తనను చనిపోయినట్లు ధ్రువీకరించిన రెవెన్యూ అధికారులు వెంటనే తనకు డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సమస్యను వారంలోగా పరిష్కరించపోతే తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.

చేయూత



కుర్చీలు అందిస్తున్న డీఈఓ రాధాకిషన్

హవేళిఘణాపూర్(మెదక్): మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ మెదక్ మంజీర ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కుర్చీలు తదితర వస్తువులను శనివారం డీఈఓ రాధాకిషన్ అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు రాంకిషన్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ నీలకంఠం, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాంకిషన్, కోశాధికారి పవన్‌కుమార్, వనపర్తి వెంకటేశం, రాజారెడ్డి, శ్రీనివాస్, అరుణ, మంగ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్య ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలు, దేశంకోసం పాటుపడిన మహనీయుల ఫొటోలతో నినాదాలు చేస్తూ ప్రజాచైతన్య ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, సాయిరాం, బాలరాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని లింగారెడ్డిపేట్‌లో గడా ప్రత్యేక నిధులతో మురుగు కాల్వ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ శనివారం సుగుణ తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పెంటాగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



నర్సాపూర్‌లో గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న గరుడసేన యువకులు



అల్లాదుర్గం(మెదక్): చిల్వెర గ్రామంలో మహారాష్ట్ర బృందం నృత్యాలు



శివ్వంపేట(నర్సాపూర్): ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు



కొడిపల్లి(నర్సాపూర్): ధర్మసాగర్‌లో వినాయక శోభాయాత్ర



పాపన్నపేట(మెదక్): వినాయక నిమజ్జనం



చిన్నశంకరంపేట(మెదక్): ఖాజాపూర్‌లో..

సంక్షిప్త వార్తలు

కష్టపడితేనే బంగారు భవిష్యత్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వెల్‌కం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు అనంతరాజశర్మ, శ్రీశైలం, ప్రభాకర్, కిష్టారెడ్డి, విజయభాస్కర్, శ్రీలత, రాజు, రమేశ్, జహీరాబేగం, అభిలాష్ పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికలు గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు శనివారం ఎలక్షన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు వరలక్ష్మి, సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

కళాశాలలో స్వచ్ఛభారత్

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ.. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వీప్‌డేలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లెక్చరర్ ప్రమీళరాణి, స్వర్ణలత, ఫర్జానా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్‌కుమార్. విద్యార్థులు పాల్గొన్నారు.

'నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం'

మెదక్ కలెక్టరేట్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, డిమాండ్ల సాధనకు అక్టోబర్ 5న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ తెలిపారు. శనివారం మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు 34 రోజులుగా నిరవధిక సమ్మె చేశామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఆసీఫ్, నాయకులు స్వామి, రమేశ్, రాములు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు'

చిన్నశంకరంపేట(మెదక్): తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నశంకరంపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మారిన పాఠశాలల రూపురేఖలు

మనోహరాబాద్(తూప్రాన్): మన ఊరు - మనబడితో పాఠశాలల రూపు రేఖలు మారాయని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని లింగారెడ్డిపేట్ యూపీఎస్ పాఠశాలలో మన ఊరు - మనబడిలో భాగంగా పాఠశాలకు మరమ్మతులు చేయడంతో వాటిని సెక్టోరియల్ అధికారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చానాయక్, సర్పంచ్ సుగుణ, పాఠశాల చైర్మన్ బాలేశ్, పీఆర్ఏఈ మధు, హెచ్ఎంలు జయరాజ్, రేహాన, మధుసూదన్, నాయకులు పెంటాగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతం చేయాలి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో బూత్ స్వశక్తికరణ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక పరిశీలకులు ప్రవీణ్ యాదవ్ హాజరై పార్టీ ఇన్‌చార్జిలు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సమావేశంలో యాదగిరి, సాయిలు, లింగం, గణేశ్, మహేందర్, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

రేగోడ్(మెదక్): మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు గ్రామ సర్పంచ్ సిద్ధారెడ్డి శనివారం తెలిపారు. వీరికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కండువ కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సీనియర్ నాయకుడు వీరారెడ్డి, నాయకుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాలు ఇవ్వండి

కౌల్దారం(నర్సాపూర్): అసైన్డ్ భూములను సాగు చేస్తున్న రైతులకు పంట రుణాలు అందించాలని శనివారం కొంగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభలో సంఘం పరిధిలోని కొంగోడ్, నాయిని జలాల్‌పూర్ రైతులు డిమాండ్ చేశారు. సంఘం చైర్మన్ కృపాకర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. సంఘం పరిధిలోని రెండు గ్రామాల్లో అత్యధికంగా 80 శాతం మంది రైతులు అసైన్డ్ భూములను సాగు చేస్తున్నారని, సంఘానికి అనుసంధానంగా ఉన్న డీసీసీబీ బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో సంఘం పాలకమండలి జోక్యం చేసుకొని రుణాలు అందించేలా చూడాలని కోరారు. సమావేశంలో సంఘం డైరెక్టర్లు మాణయ్య, అంబరీశ్, గోపాల్, పాండరీ, శేషగిరి, దుర్గాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

నర్సాపూర్: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 20 రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శనివారం తమ సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పొర్లుదండాలు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. వారికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు సంఘీభావం తెలిపారు.

ఉపాధ్యాయ పదోన్నతులను ఆపొద్దు

చేగుంట(తూప్రాన్): ఉపాధ్యాయ పదోన్నతుల ప్రకియను ఆపొద్దని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేశ్ అన్నారు. చేగుంట తపస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, స్వీపర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు దుబాషి భాస్కర్, రామారావ్, చేగుంట, మాసాయిపేట మండల అధ్యక్షులు వెంకటేశ్, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

టెక్నాలజీపై అవగాహన

తూప్రాన్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థులకు ఐటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఆర్థిక లావాదేవీలపై బ్యాంక్ అధికారులు విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. కంప్యూటర్ ఉపయోగాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ టీచర్ కవిత బృందం పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విద్యుత్ సబ్ స్టేషన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన హెచ్ఎం పార్వతీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఎలక్ట్రషన్ ట్రైనర్ నవీన్ పాల్గొన్నారు.

మిన్‌పూర్‌లో కార్డన్ సెర్చ్

పాపన్నపేట(మెదక్): మండలం మిన్‌పూర్ గ్రామంలో శనివారం రాత్రి పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీసీ కెమెరా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెదక్ రురల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట్, మెదక్, హావేలిఘన్‌పూర్, కొల్చారం ఎస్ఐలు సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో మృతిచెందిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రతినిధులు శనివారం ఆర్థికసాయం చేశారు. చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన పట్నం నర్సింలు మృతి చెందడంతో జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా రూ. 5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. టౌర్య తండాకు చెందిన లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపీపీ హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు, ఎంపీటీసీ సత్తిరెడ్డి రూ.5 వేల చొప్పున 20 వేల సాయం బాధిత కుటుంబానికి అందజేశారు.